APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | బుధవారం, 22 అక్టోబర్ 2025, | సంపుటి : 17 | సంచిక : 54 | పేజీలు 12 | వెల : 5/-

## అడ్డూ అదుపులేని బంగారం ధరలు

హైదరాబాద్: దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగలశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి



న్యూఢిల్లీ: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి.

# ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**'బస్తీ దవాఖానాల బాట'లో కేటీఆర్, హరీశ్‌రావుల విమర్శ**

రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు



**హైదరాబాద్, నీలగిరి వార్త అక్టోబర్21:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో గ్రేటర్ హైదరా బాద్ పరిధిలో భారత రాష్ట్ర సమితి వినూత్న కార్యక్ర మం నిర్వహించింది. మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు..కార్పొరేటర్లతో కలిసి మంగళవారం బస్తీ దవాఖానాల పరిశీలన కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా బంజారాహిల్స్ గురుబ్రహ్మనగర్ బస్తీ దవాఖానాను భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లింగంపల్లి బస్తీ దవాఖానాను మాజీమంత్రి హరీశ్‌రావు సందర్శించి వైద్యులు, రోగులతో మాట్లా డారు. అంబర్‌పేట గంగానగర్ దవాఖానాను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధి యూసుఫ్‌గూడలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, జూబ్లీహిల్స్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత పరిశీలించారు. రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, షేక్‌పేటలో

-మిగతా 2లో





# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

### విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం

### అమరులను సంస్మరించుకోవడం మన విధి

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్21:** పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణం గా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరే డ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరిం చుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం

-మిగతా 2లో

**అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ**

- నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

### విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం

- సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక
- పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి
- ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ
- డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి

పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి



›02

# కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం: డీజీపీ శివధర్‌రెడ్డి

నిజామాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి: ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వచ్చిన డీజీపీ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాది కారులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. "ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు

-మిగతా 2లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..





# 150కి పైగా నామినేషన్లు

**హైదరాబాద్: నీలగిరి వార్త అక్టోబర్ 21:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల గడువు ముగిసింది. మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్రులు, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. 3 గంటల తర్వాత నుంచి గేటు లోపల ఉన్నవారికే నామినేషన్ వేసేందుకు అనుతిస్తున్నారు. దాఖలైన నామినేషన్లను రేపటి నుంచి ఆర్వో సాయిరాం పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువు ఉంది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించనున్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్: నీలగిరి వార్త అక్టోబర్ 21:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీల కు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయ న్నారు. భాజపా అభ్యర్థిలం కల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్ర మంత్రి బండి సంజ య్, పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునంద న్‌రావుతో కలిసి కిషన్ెండ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. "జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాం తం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త,

-మిగతా 2లో



# కార్పొరేట్ల కోసం బస్తీ దవాఖానాలను చిదిమేస్తారా?

### జ్వరం మందులకూ దిక్కులేని పాలన

- బస్తీ దవాఖానాలకు సుస్తీ రేవంత్ పాలన పుణ్యమే
- కేసీఆర్ ఇచ్చిన మందులకు మంగళం- బస్తీ దవాఖానలు ఉత్సవ విగ్రహాలుగా మారిన విషాదం
- - ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు ఆగ్రహం

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి :**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు షేక్‌పేట్ డివిజన్‌లోని షేక్‌పేట్ గ్రామంలో నిర్వహించిన బస్తీ దవాఖాన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి , ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు నందికంటి శ్రీధర్‌తో కలిసి పాల్గొన్నారు.హాఈ సందర్భంగా ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు మాట్లాడుతూ,"బస్తీ దవాఖానల ప్రస్తుత పరిస్థితి చూస్తే విస్తుపోవాల్సిన పరిస్థితి ఉంది. దాదాపు 1,500 బస్తీలు ఉన్న హైదరాబాద్ నగరంలో ప్రతి బస్తీకి ఒక దవాఖాన ఉండాలనిహాౕ.చంద్రశేఖరరావుహామానవతా దృక్పథంతో ఒక మహెూన్నతమైన ఆలోచన చేశారు. పేద మరియు మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యం అనే రెండు ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కెసిఆర్ బస్తీ దవాఖానల రూపకల్పన చేశారు," అని పేర్కొన్నారు.కార్పొరేట్ ఆస్పత్రులను బ్రతికించేందుకు బస్తీ

-మిగతా 2లో

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

**విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం**

**సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక**

**పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి**

**ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ**

**డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి**

**పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి**



**అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి:** ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలి యన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజర య్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళు లర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్విహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. . సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడు తున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటే కఠినంగా ఉంటారను కుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికా రులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు. వారి కంటే ముం దుండకపోతే నేరాలను కట్టడి చేయలేం. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయి. ప్రాణం తాత్కాలికం.. చేసే పని శాశ్వతం. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోంది. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనివల్ల ఎంతో మంది కుమిలిపోతున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.. నేరస్థులపై కఠినంగా ఉండాలి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. ప్రభుత్వానికి, ప్రజలకి అండగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పోలీసులకు బీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. పోలీసులకు డీఏలతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నాం. 6,100 మంది కానిస్టేబుళ్లను నియమించాం. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలి. అన్ని రకాల భద్రత ఉంటేనే ఇది సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ..ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి

-మొదటి పేజీ తరువాయి

మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది. మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్త నం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీ లకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసర ముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.

## రియాజ్ పోలీసుల వద్ద ఆయుధాన్ని లాక్కుని కాల్పులకు యత్నించాడు: డీజీపీ శివధర్‌రెడ్డి

**నిజామాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి:** నిజామాబాద్‌లో పోలీసుల కాల్పుల్లో నిందితుడు రియాజ్ మృతిచెందిన ఘటనపై తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి స్పందించారు. రియాజ్ తప్పించు కుని పారిపోతూ పోలీసులపై మరోసారి దాడికి పాల్పడ్డాడని చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్న అతడు.. బాత్‌రూంకు వెళ్లి తిరిగి వస్తూ దాడికి తెగబడి నట్లు తెలిపారు. "రియాజ్‌ను పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. వారి దగ్గరున్న ఆయుధాన్ని లాక్కుని కాల్పులకు యత్నించాడు. అప్ర మత్తమైన పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రియాజ్ చనిపోయాడు. ఆదివారం అతడిని పట్టుకు నే క్రమంలో స్థానికుడు ఆసిఫ్‌పై దాడి చేశా డు. ఇవాళ మరో కానిస్టేబుల్‌ను గాయపరిచి పారిపోయేందుకు యత్నించాడు" అని డీజీపీ వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్‌కు పోలీసు శాఖ తరఫున నివాళులర్పిస్తున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ప్రమోద్‌కుమార్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వెల్లడించారు. "రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుబడి ఉంది. నేరస్థులు ఎంతటి వారైనా కఠినంగా అణచివేస్తాం. ప్రమోద్ కుటుంబానికి రూ. కోటి పరిహారం, 300 గజాల ఇంటి స్థలం అందిస్తాం. పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ. 24 లక్షల పరిహారం ఇస్తాం. ప్రమోద్ కుటుంబ సభ్యుల్లో కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తా" అని డీజీపీ వెల్లడించారు.

## అభయ్, ఆశన్నలకు వై కేటగిరీ భద్రత

హైదరాబాద్: మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు... లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్‌రావు ఎలియాస్ అభయ్, తక్కళ్లపల్లి వాసుదేవరావు ఎలియాస్ ఆశన్నలకు వై కేటగిరీ భద్రతను కల్పించినట్లు తెలిసింది. ఈ అగ్రనేతలిద్దరూ పదుల సంఖ్యలో కేడర్‌తో కలిసి ఆయుధాలతోసహా లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ లొంగుబాట్లను తప్పుపట్టిన మావోయిస్టు పార్టీ ఆ ఇద్దరు అగ్రనేతలను శిక్షించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## కార్పొరేట్ల కోసం బస్తీ దవాఖానాలను చిదిమేస్తారా?

-మొదటి పేజీ తరువాయి

దవాఖానలను నిర్లక్ష్యం చేయడం బాధ్యత రహితమైందే కాక మానవతా రాహిత్యానికి నిదర్శనం. "ఒకవైపు పేద పిల్లలకు అద్భుతమైన రెసిడెన్షియల్ స్కూల్‌లను ఏర్పాటు చేసి విద్యా అవకాశాలను కల్పిస్తే, మరోవైపు కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లలేని ప్రజలకు బస్తీల్లోనే నాణ్యమైన వైద్యం అందించే విధంగా కెసిఆర్ గారు ఈ బస్తీ దవాఖానలను రూపొందించారు. ఈ మోడల్ దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొత్తం ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని బస్తీ దవాఖానలు పూర్తిగా సర్వనాశనం అయ్యాయి," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెకెసిఆర్ పాలనలో 149 రకాల మందులు అందించేవారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 39 రకాల మందులు మాత్రమే ఇస్తోంది. వంద రకాల మందులకు మంగళం పాడేశారు. ప్రజల టాక్స్ మనీతో నడిచే హైదరాబాద్‌లో weighingమెషిన్ పనిచేయని పరిస్థితి, డయాగ్నస్టిక్ సర్వీసులు సరిగా లేని పరిస్థితి దారుణం. బస్తీ దవాఖానలను ఉత్సవ విగ్రహాలుగా మార్చి ప్రజలను మభ్యపెడుతున్నారు," అని దాసోజు విమర్శించారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ ,చేరిక మహేష్‌హోదితరులు పాల్గొన్నారు.



## పార్టీ మారినోళ్లకే పదవులా...?

**మంత్రి అడ్లూరి ఎదుట జీవన్‌రెడ్డి ఆవేదన**

**జగిత్యాల,నీలగిరి వార్త ప్రతినిధి :**'పార్టీ మారినోడు చెబితేనే పదవులిస్తారా. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను బతకనివ్వరా' అంటూ సంక్షేమశాఖ మంత్రి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎదుట మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీపావళిని పురస్కరించుకుని జీవన్‌రెడ్డి సోమవారం బీర్‌పూర్‌లో శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్లిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆయనను కలిసి.. దేవస్థాన కమిటీలో భారత రాష్ట్ర సమితి నేతలను నియ మించారని, మొదట్నుంచి పార్టీని నమ్ముకున్న తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన జీవన్‌రెడ్డి వారిని వెంటబె ట్టుకుని ధర్మపురిలోని మంత్రి లక్ష్మణ్‌కుమార్ క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. తాము కాంగ్రెస్ పట్టాదారులమని, కౌలుదారులం కాదని.. వలస వచ్చినవాళ్లు పెత్తనం చెలాయి స్తానంటే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నియోజకవర్గంలో 3 దేవస్థాన కమి టీలలో భారత రాష్ట్ర సమితికి చెందిన వారినే నియమిం చారు. పొలాస ఆలయ ఛైర్మన్‌గా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ముఖ్య అనుచరుడిని, ధర్మకర్తగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ఏజెంట్ సతీమణిని నియమించారు' అని వారన్నారు. ఇలా కార్యకర్తలను మానసిక క్షోభకు గురిచేయడం ఏమిటని నిలదీశారు. అన్ని విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, ఆందోళన చెందవద్దని జీవన్‌రెడ్డి, ఆయన అనుచరులకు మంత్రి సర్ది చెప్పారు.

## కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం: డీజీపీ శివధర్‌రెడ్డి

-మొదటి పేజీ తరువాయి

నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయాం. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది. మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారు. తెలంగాణ నుంచి ఇంకా దాదాపు 65 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారు. వారిపై ఉన్న కేసుల విషయంలో సానుభూతితోనే వ్యవహరిస్తాం, ఎలాంటి వేధింపులు ఉండవు" అని డీజీపీ తెలిపారు.

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

-మొదటి పేజీ తరువాయి

'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామ న్నారు. 29-06-2008న ఒరిస్సాలో మావో యిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామా రంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధా నాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవ డం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొ న్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదే విధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలం గాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకిత భావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలం గాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది.సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్‌గా నిలిచింది.సైబర్ నేరగాళ్లను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయి స్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారధ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్ఠతను పెంచాం. ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం.ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాల కు పోలీ సులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.



## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది: కేటీఆర్

-మొదటి పేజీ తరువాయి

మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్‌నగర్‌లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, వెంగళ్‌రావు నగర్ డివిజన్‌లో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్లారెడ్డిగూడ బస్తీ దవాఖానాను ఎమ్మెల్సీలు ఎల్.రమణ, నవీన్ కుమార్‌రెడ్డి సందర్శించారు.

**భరోసా కరవు: కేటీఆర్**

కాంగ్రెస్ పాలనలో ప్రజారోగ్యానికి భరోసా కరవైందని కేటీఆర్ ఆరోపించారు. దవాఖానా పరిశీలన అనంతరం కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. 'కేసీఆర్ హయాంలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు 450 బస్తీ దవాఖానాలు, తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్లను ఏర్పాటుచేశాం. ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలతో పాటు అనుబంధ ఆసుపత్రులను నిర్మించాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని విస్మరించింది. బస్తీ దవాఖానాల్లో ఉద్యోగులు, సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. మా హయాంలో ఒక్కోటి వెయ్యి పడకలతో 4 టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనులు ప్రారంభించాం. 2 వేల పడకలతో నిమ్స్ విస్తరణ పనులు చేపట్టాం. మా పాలనలో 90 శాతం పనులు పూర్తయినా కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోతోంది' అని మండిపడ్డారు. టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం పూర్తిచేయకపోతే ధర్నా చేస్తామని హెచ్చరించారు.

**దానం కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినరా?**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ భారత రాష్ట్ర సమితి నుంచి గెలిచినప్పటికీ.. ఆయన పేరు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉండటం ఆశ్చర్యంగా ఉందని కేటీఆర్ అన్నారు. అది ఏఐసీసీ జాబితా కాదని, ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ స్టార్ క్యాంపెయినర్ల జాబితా అని ఎద్దేవా చేశారు.



**ప్రజా సమస్యలు పట్టించుకోని సీఎం: హరీశ్‌రావు**

సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజల బాధలు పట్టించుకునే తీరిక లేదని హరీశ్‌రావు విమర్శించారు. దవాఖానా పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ.. బస్తీ దవాఖానాలలో భారత రాష్ట్ర సమితి హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించామని, ప్రస్తుతం 60 నుంచి 70 రకాల మందులే ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ సిబ్బందికి జీతాలు వస్తున్నాయా? లేదా అని సమీక్ష చేసే సమయం కూడా సీఎంకు లేదా అని ప్రశ్నించారు. సీఎం సొంత నియోజకవర్గంలో 108 వాహనం సకాలంలో రాని కారణంగా వైద్యం అందక ఒకరి ప్రాణం పోయిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రికి మద్యం దుకాణాల సంఖ్య పెంచడంపై ఉన్న ధ్యాస.. ప్రజాసంక్షేమంపై లేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్, భాజపా కలిసి పోయాయని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి ఎప్పటికీ భాజపాతో కలవదన్నారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
బుధవారం
22.10.2025


# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు

- అదనపు డిసిపి రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని అదనపు డిసిపి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని ఫ్లాగ్ డే పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు.అడిషనల్ డిసిపితో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది,పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరు స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అదనపు డిసిపి మాట్లాడుతూ నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తారీఖు వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా అదనపు డిసిపి వెల్లడించారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు సురేష్, ప్రభాకర్ రావు పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.





# కి చక్కటి ప్రదేశం అందుబాటులోకి వచ్చింది

ట్రాక్ నిర్మాణంతో పాటు చెరువు చుట్టూ ఎల్లారెడ్డి అయ్యప్ప స్వామి ఆలయ మరుగుదొడ్డి భూమి పూజకు బీజేపీ నేత పైడి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం భక్తులకు సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన మరుగుదొడ్డి (టాయిలెట్) నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పెద్ది ఎల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.ఈ కార్యక్రమం తేదీ: 22-10-2025 (బుధవారం) ఉదయం 11:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో జరుగుతుందని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

# గాజులరామారం లో జరిగే కోటి దీపోత్సవం కు ప్రముఖులకు ఆహ్వానం..

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తో పాటు కేటీఆర్, హరీష్ రావులకు ఆహ్వానం.

శ్రీశ్రీశ్రీ నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం కు విస్తృత ఏర్పాట్లు

నెల 24 నుండి 28 తేది వరకు కోటి దీపోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )**

**కుత్బుల్లాపూర్:**



గాజులరామారం లోని భారత్ పెట్రోల్ పంప్ ప్రక్కన నిరంజని గ్రౌండ్, కైలాస్ప్ లో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర దక్షిణాయణం శరత్ ఋతువు ఈ నెల 24 వ తేది నుండి 28 వ తేదీ వరకు 4 రోజుల పాటు జరిగే కోటి దీపోత్సవం కు కుత్బుల్లాపూర్ లోని గాజులరామారం ముస్తాబావుతుంది. గాజులరామారం లో జరిగే కోటి దీపోత్సవం కు ప్రముఖులకు ఆహ్వానం అందించింది ఆహ్వాన సంఘం.శ్రీశ్రీశ్రీ నకులే శ్వరీదేవి సిద్ధిపీఠం వ్యవస్థాపకులు తిరునగరి నందు స్వామి మరియు సభ్యుల ఆధ్వ రంలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తో పాటు కేటీఆర్, హరీష్ రావులను కోటి దీపోత్సవం వేడుకలకు రావాల్సింది అంటూ ఆహ్వానం అందజేశారు.మొదటి రోజు 24-10-2025 శుక్రవారం రోజున సా? 4గం?లకు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణం,25-10-2025 శనివారం రోజున శ్రీ శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం,26-10-2025 ఆదివారం రోజున శ్రీ చిత్తారమ్మదేవి లక్ష గాజుల అర్చన,27-10-2025 సోమవారం రోజున శ్రీ శివపార్వతుల కళ్యాణం,28-10-2025 మంగళవారం రోజున శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం, నిర్వాహస్తున్నట్లు శ్రీ శ్రీ శ్రీ నాకులేశ్వరి సిద్ధిపీఠం ఫౌండర్ మరియు ఛైర్మెన్ తిరునగిరి నరేంద్ర ఆచార్యులు తెలిపారు. నీలగిరి వార్త తో మాట్లాడుతూ ఈ కార్యక్రమములో నిత్య దీపోత్సవం, దేవతార్చనలు, అభిషేకాలతో పాటుగాఉ? 9 గం?ల నుండి 12 గం?ల వరకు హెూమాలు కూడా విశేషముగా నిర్వహించ బడుతయాని అన్నారు.మహా రుద్రహెూమం (ఉ?9 గం?) గ్రహదోషాల నివారణకు, ఏలినాటికభము అనంతవన ప్రమాదాల సమస్యలతో బాధపడుతున్నవారు మృత్యుసంబంధిత దోషాలు, ఆయున తారకు రు గోమం నిర్వహింస్తున్నామన్నారు లిసుదర్శనసోమం (ఉ? 10గం) నరదృష్టి ప్రభావంచేత వ్యాపారంలో సమస్యలు ఎదుర్కొంటున్నవారు ఉన్నత విద్యా, ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్నవారు, సుదర్శనహెూమం ద్వారా సంపూర్ణమైన ఫలితాన్ని పొందవచ్చుఅని తెలిపారు.సంతాన సాశుపత హెూమం రాహు కేతు: (ఉ?11గం) కాలసర్పదోషనివారణకై జాతకంలో వివాహ, ఉద్యోగ, సంతాన, సమస్యలతో బాధపడుతున్న వారికి శుభఫలితాలు రావడానికి సర్ప, సుబ్రహ్మణ్య మానసాదేవి హెూమాలు నిర్వహించబడుతాయని ఆయన అన్నారు.ఈ ప్రసిద్ధమైన హెూమకార్యక్రమంలో పరిమిత సంఖ్యలో భక్తులను తీసుకొనబడును. అవకాశం కోసం చూస్తున్నవారు ముందుగా సంప్రదించి నమోదుచేసుకోగలరు.



# దీపావళి అంటే సంతోషం...

# సందడి ... సంబరం...

-దీపాలను వెలిగించి పితృదేవతలకి ఆహ్వానం పలకడం దీపావళి-తారాజువ్వాలను కాలుస్తూ వారికి ఆకాశ మార్గం స్పష్టంగా కనిపించేలా చేయడమే దీపావళి -సందడి చేసే మనసులతో చిందులువేసే సంతోషాలే దీపావళి

**నీలగిరి వార్త అక్టోబర్ 21 వనపర్తి జిల్లా ప్రతినిధి**





పెద్దిగారి రంజిత్ కుమార్ దీపావళి రోజున ఉదయం వేళలో ఇళ్లన్నీ పసుపు గడపలతో,మామిడి తోరణాలతో కళకళలాడుతూ కనిపిస్తాయి.ఇక చీకటిపడే సరికి అందరి ఇళ్లలోనూ అనేక దీపాలు పసిడి వెలుగులను విరజిమ్ము తుంటాయి.ఈ వెలుగులకు భయపడిన చీకటి ఎక్కడా దాచుకోవడానికి చోటులేకపోవడంతో పొలిమేరలు దాటి పారిపోతుంది.చీకటిని వెలుగులు తరిమి కొట్టడాన్ని చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా చెప్పుకుంటూ వుంటారు. ఇందుకు కారణమైన కథగా మనకి నరకాసుర సంహారం కనిపిస్తుంది.నరకాసుర వధ ఎలా జరిగింది? ఎందుకు జరిగింది..?శ్రీ మహావిష్ణువు వరాహ అవతారాన్ని ధరించినప్పుడు ఆయనకీ ... భూదేవికి జన్మించినవాడే నరకాసురుడు.ఆయన తపస్సుకు మెచ్చిన శివుడు,తల్లి చేతిలో తప్ప మరెవరి చేతిలోను మరణంలేని విధంగా వరాన్ని ప్రసాదించాడు.వరగర్వితుడైన నరకాసురుడు అటు దేవతలను..ఇటు మానవులను నానాబాధలు పెట్టసాగాడు.దేవతలు విష్ణువును సహాయం అర్థిస్తారు.తాను శ్రీకృష్ణావతారంలో నరకుని వధించెదనని విష్ణువు దేవతలకు నచ్చచెబుతాడు.అయితే భూదేవి విష్ణువు నుండి వరం పొంది ఉంటుంది.నరకుడు చాలా కాలం జీవించాలని,అతడు తల్లి అయిన తన చేతులలో మరణించాలని, మరియు అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరగా ఆ కోరికలకు విష్ణువు అంగీకరించి వాటిని వరాలుగా ఇస్తాడు.విష్ణువు కృష్ణావతారం ఎత్తినప్పుడు భూదేవి సత్యభామగా అవతరిస్తుంది.నరకుడు దేవతల తల్లి అయిన అదితి కర్ణకుండలాలను అపహరిస్తాడు.పైగా పదహారు వేలమంది రాజకన్యలను కూడా అపహరించి బందీ చేస్తాడు.అదితి సత్యభామకు బంధువు.దీనితో సత్యభామ కోరిక తో శ్రీకృష్ణుడు నరకునిపై దండెత్తి యుద్ధం చేస్తాడు, నరకాసురుడు కృష్ణునిపై పెక్కు దివ్యాస్త్రాలను ప్రయోగించగా, కృష్ణుడు వాటిని తిప్పికొట్టి సమ్మసిల్లి పడుకుంటాడు చివరకు సత్యభామ ఆగ్రహించి ధనస్సు ను చేత బట్టి నరకుని సంహరిస్తుంది.అదితికి కుండలాలు తిరిగి వస్తాయి. పదహారువేల మంది కన్యలు రక్షింపబడతారు.లోక కంటకుడైన నరకుడి పీడ వదిలిందనే సంతోషంతో అంతా దీపాలు వెలిగించి మతాబులు కాల్చి సంబరాలు జరుపు కుంటారు. తరతరాలుగా ఇదే విధానం దీపావళి పండుగ పేరుతో కొనసాగుతోంది.అమావాస్య కావడంతో చీకట్లు ముసురు తాయి.ఆ చీకట్లను పారదోలడానికై ప్రజలు దీపాలు వెలగిస్తారు.ఇక పురాణ సంబంధమైన కథ ఇలా వుంటే,ధర్మ శాస్త్రం మాత్రం దీపావళి పండుగ ఉద్దేశం పితృదేవతలను సంతృప్తి పరచడమేనని చెబు తోంది.దీపాలను వెలిగించి పితృదేవతలకి ఆహ్వానం పలకడం, మతాబులు కాలుస్తూ వారి రాక పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడం, తారాజువ్వాలను కాలుస్తూ వారికి ఆకాశ మార్గం స్పష్టంగా కనిపించేలా చేయడమే ఈ పండుగలోని పరమార్థమని అంటోంది.ఈ రోజుల్లో వానలు కురవడం...చలి పెరుగుతూ వుండటం వలన అనేక రకాలైన క్రిములు వివిధ రకాలైన వ్యాధులను కలిగిస్తుంటాయి.వాటిని నియత్రించడం కోసమే దీపాలను వెలిగించడం,టపాకాయలు పేల్చి ఆ పొగవల్ల అవి నశించేలా చేయడం జరుగుతుందని అంటారు.దీపావళి రోజున శ్రీ కృష్ణుడు ద్వారకానగరానికి చెందిన 16000 మంది గోపికలకు నరకాసురుడి చెర నుంచి విముక్తి కలిగించాడు కనుక, అందుకు సంకేతంగా కొంతమంది 16 దీపాలను వెలిగిస్తుంటారు. మరికొందరు 33 కోట్ల మంది దేవతలకు సంకేతంగా 33 దీపాలు వెలిగిస్తుంటారు.ధనత్రయోదశి.. నరకచతుర్దశి...దీపావళి... బలిపాడ్యమి...యమద్వితీయ అయిదు రోజుల పండుగలా భావిస్తుంటారు కనుక కొందరు అయిదు దీపాలను వెలిగిస్తుంటారు.భూదేవి దీపం వేడిని భరించలేదట. అందువలన ప్రమిదలో ప్రమిద పెట్టి వెలిగిస్తుంటారు ఆ బంగారు కాంతుల్లో అనుబంధాల వాకిట్లో ఆనందాల సందడి చేసేస్తుంటారు.

# బిసి బంద్ లో అగ్ర పార్టీ నాయకులు పాల్గొనలేదు

- రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లకపోతే టిఆర్పి సత్తా చూపిస్తాం

టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:- అక్టోబర్ నెల 18 వ తేదిన**



బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ కు అగ్ర పార్టీ నాయకులు బంద్ లో ఎందుకు పాల్గొనలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శివట్టే జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట లో మంగళవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణ నాయకుల తీరును తీవ్రంగా తప్పుపట్టారు. రాజకీయ పార్టీల నాయకులు బీసీ సమాజానికి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేవలం పత్రిక ప్రకటనలకు మాత్రమే బీసీ బందులో పాల్గొంటామని చెప్పి బందులో పాల్గొనక పోవడం వెనుక మర్మమేందో బీసీ సమాజానికి చెప్పవలసిన అవసరం ఉందని అన్నారు. అగ్ర పార్టీ నాయకులు ఆడుతున్న ఆటలలో బీసీ నాయకులు కీలుబొమ్మలు కావద్దని 42 శాతం రిజర్వేషన్లు ఎలా సాధ్యమైతుందని ఆనాడే శాసనమండలిలో తమ పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న తప్పు పట్టడం జరిగిందని, జీవో నెంబర్ 9 ని కూడా తీవ్రంగా తప్పు పట్టడం జరిగిందని తెలిపారు. హైకోర్టు లో జీవో నెంబర్ తొమ్మిది ని సస్పెండ్ చేయగానే మా పార్టీ ఆధ్వర్యంలో బంద్ కు ప్రకటించామని, కానీ మిగతావారు ఆ రోజు బందులో పాల్గొనకుండా 18 వ తారీకు బంద్ ఇవ్వడం రాష్ట్రంలో పాక్షికంగానే బంద్ ప్రభావం కనిపించింది తప్ప ఎక్కడ కూడా పూర్తిగా బంద్ అయిన దాఖలాలు లేవని 42% రిజర్వేషన్లు కల్పించే వరకు రాజ్యాధికార పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ అర్ పి నాయకులు చాంద్ పాషా,మీర్ అక్బర్ , కుంభం నాగరాజు , అన్నపర్తి రాజేష్, ఆవుల అంజయ్య, శివ , బొమ్మగాని సైదులు గౌడ్, వల్లాల సైదులు, సైదులు, మల్లేష్, , సుమన్, కోటి, వల్లాల బుచ్చయ్య, గుంటూరు విజయ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

# మార్పు వెనుక మహెూన్నత త్యాగం - ఏసిపి రవి కుమార్..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అధ్వర్యంలో మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించారు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఒకప్పుడు పోలీస్ శాఖ అంటే నమ్మకం లేని రోజుల నుండి ప్రస్తుతం అపారమైన గౌరవాన్ని నమ్మకం గెలుచుకున్న నేటి పోలీస్ శాఖ వెనుక ఎందరో పోలీసుల త్యాగాలు, అత్యున్నత స్థాయి అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు న్యాయబద్ధమైన సేవలు, మానవత్వానికి అద్దంపట్టిన తిరు నేడు బెల్ట్ వ్యాప్తంగా కనిపిస్తాయి. 2025 అక్టోబర్ నాటికి దేశంలో అత్యంత మారుమూల ప్రాంతాలకు విస్తరించిన పోలీస్ స్టేషన్లతో నేరాల నియంత్రణ వరకే పరిమితం కాకుండా మరెన్నో సేవా కార్యక్రమాలు విద్య, వైద్య సదుపాయాలు త్రాగునీరు సౌకర్యం అందిస్తున్న తీరుతో పోలీస్ శాఖ మంచి గుర్తింపు పొందుతుంది. గడిచిన 75 సంవత్సరాలలో 2024 వరకు దేశంలో విధి నిర్వహణలో పోలీసులు 36,468 మంది తమ ప్రాణాలను కోల్పోవడం జరిగింది. అలాంటి త్యాగాలకు ఏమిచ్చినా తక్కువే అని పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ అన్నారు. మందమర్రి లోని పోలీస్ స్టేషన్ కేంద్రంగా ఉన్న పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ మాట్లాడుతు పోలీసు అమరవీరుల



త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, అమరవీరుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సి.ఆర్.పి.ఎఫ్ పోలీసులను 1959లో అక్టోబర్ 21న చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న ప్రతి ఏటా దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని వివరించారు. విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, మందమర్రి ఎస్సై రాజశేఖర్, సబ్ డివిజన్ ఎస్సైలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అని అన్నారు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించే పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల బలిదానం దేశానికి గర్వకారణమని కొనియాడారు.పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని సమాజంలో భద్రత, శాంతిని కాపాడటంలో పోలీసులు నిరంతరం పోరాడుతున్నారని ఆయన అన్నారు. దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థం ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత అని వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు ఎంతో ఆదర్శమన్నారు. జిల్లా పరిపాలనలో పోలీస్ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని, జిల్లా ప్రజల తరపున అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... దేశ అంతర్గత భద్రతను కాపాడుతూ, చట్టాన్ని అమలు చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వీర పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు.పోలీస్ ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదుని, ప్రజలకు సేవ చేసే మహత్తర అవకాశంగా భావించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది.వారి నిస్వార్థ సేవ మరియు త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన "జాతీయ ఐక్యత దినోత్సవం" అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి సంధార్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, రక్తదాన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు మొదలగు వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి కోరారు.పోలీస్ పరేడ్ అనంతరం అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, అదనపు ఎస్‌పి బి.రాములు నాయక్ జిల్లా లోని పోలీస్ అధికారులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయుధ దళాల గౌరవ వందనం మధ్య జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఇట్టి కార్యక్రమం వికారాబాద్ డిఎస్‌పి లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ , బాల కృష్ణ రెడ్డి , డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య , డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు ,ఆర్ డిఎస్‌పి వీరేష్ ఇన్స్పెక్టర్ లు,ఆర్‌ఐ లు,ఎస్‌ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన

## జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి జన్మదినాన్ని పురస్కరిం చుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దండ ముడి కాలనీ లోని తన స్వగృహం లో జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ , జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , రుద్ర అశోక్ , పోలే శ్రీకాంత్ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానిక ప్రజలకు మరింత సౌకర్యాలు అందించడంలో ఎమ్మెల్యే గారి పాత్ర విశేషం అని అన్నారు. ఆయనకు చిరకాల ఆయురారోగ్యాలు కలగాలని, మరింత ప్రజా సేవ చేసే అవకాశాలు లభించాలని మనస్ఫూర్తిగా "కోరుకుంటున్నాం" అని తెలిపారు.ఎమ్మెల్యే గ ఈ సన్మానం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సేవలో ఎప్పటికప్పుడు ముందుండి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.



# ఉషోదయ కాలనీ లో ఘనంగా దీపావళి నరకాసుర వధోత్సవం

## ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రావుల శేషగిరి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

దీపావళి సందర్భంగా ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోగాజులరామారం ఉష ముళ్ళపూడి హాస్పిటల్ ప్రక్కన, టీ టైమ్ వెనుక వైపు గ్రౌండ్‌లోజరుగుతోన్న 2వ సంవత్సరం దీపావళి నరకాసుర వధోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది..ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ హిందూ లు సమాజ్యంగా ఉండడానికి ఇలాంటి కార్యక్రమం లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులను కార్పొరేటర్ శేషగిరి అభినందించారు. ఈ కార్యక్రమంలోఆంధ్ర ప్రత్యేక బాణాసంచా వెలుగులు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి.అంతకు ముందు జబర్దస్ట్ సెలబ్రిటీలు అప్పారావు,గడ్డం నరేష్, సినీ డబ్బింగ్ %ఆ% మిమిక్రీ ఆర్టిస్టు షఫీ లు చేసిన కార్యక్రమం కాలనీ వాసులను నవ్వించింది.నరకాసుర దహనం ఘట్టం అందరిని అలరించింది.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు సతీష్ బాబు కార్యదర్శి నర్సింహా రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.




# పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు తన పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే కి శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యరధి డిగ్రీ కాలేజీ విద్యార్థుల స్ఫూర్తిదాయక కార్యక్రమం

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సి ఐ మల్లేశం

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

గత అక్టోబర్ 18న జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో చింతల్ భాగ్యరధి డిగ్రీ కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమాజానికి తమ సేవను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఈ సేవాతత్పరతను అభినందించేందుకు జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశం కాలేజీని సందర్శించారు.సిఐ మల్లేశం విద్యార్థులను అభినందిస్తూ, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రక్తదానం ద్వారా ఎన్ని ప్రాణాలు రక్షించబడతాయో, ప్రతి యువకుడు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయడం ద్వారా సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాడని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత తప్పుదారిలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తాను అనుభవించిన కొన్ని క్రిమినల్ కేసుల ఉదాహరణలను ప్రస్తావిస్తూ, చిన్న తప్పులు జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించారు. యువతలో ఆలోచన విధానం మారాలి, జీవితంలో స్పష్టమైన క్యారియర్ గోల్ పెట్టుకుని ఎదగాలని, తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రవర్తించాలని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగ్యరధి డిగ్రీ కాలేజీ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ గారు, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ గారు, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది, అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, స్ఫూర్తి, మరియు సానుకూల ఆలోచనలకు నాంది పలికింది.



# బిసి బంద్ లో అగ్ర పార్టీ నాయకులు పాల్గొనలేదు

సమాజంలో రోజురోజుకీ పోలీసు బాధ్యత పెరుగుతున్నది - జిల్లా కలెక్టర్.
నేటి ప్రశాంత సమాజం పోలీసు త్యాగఫలం - జిల్లా ఎస్పీ.
- పోలీసు త్యాగాలు చిరస్మరణీయం.
- వారి త్యాగాలకు ఘనమైన శ్రద్ధాంజలి, నివాళులు ఘటించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్, ఎస్పీ నరసింహా ఐపీఎస్ లు.
- సూర్యాపేట జిల్లా పోలీస్ అమరవీరుల కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టా అందజేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.

నీలగిరి వార్త, సూర్యాపేట:-







పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళి ఘటిస్తూ వారి స్మృతిలో పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ తో కలిసి పోలీసు అమరవీరులకు పుష్ప గుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసు సిబ్బంది, అధికారులు తమ స్మృతి పరేడ్‌తో నివాళులు అర్పించారు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తెలిపారు. 2015 సం. ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జనగాం క్రాస్ రోడ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య మరియు హోంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి వారికి పట్టా అందించారు. జిల్లాలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్, కానిస్టేబుల్ లింగయ్య హోంగార్డు మహేశ్వర్ ల పిల్లలకు చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సహాయం అందించారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై తమ కన్నీళ్లతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా శాంతిభద్రతల రక్షణ ప్రజల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పోలీసు జవాన్లను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ రోజూ రోజుకు సమాజంలో పోలీసు బాధ్యత పెరుగుతుందని, బాధ్యతలకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కూడా అన్ని పరిస్థితులను ఎదురు నిలుస్తూ జిల్లాలో పోలీసు సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా జీవించాలి అంటే పోలీసు సిబ్బంది త్యాగాలు చేయక తప్పదని, పోలీసు విధులకు సహకరిస్తూ వారి కుటుంబాలు కూడా త్యాగాలు చేస్తున్నాయని అన్నారు. అమరులైన పోలీసుల కు అందరికీ ఘనంగా శ్రద్ధాంజలి తెలుపుతున్నాను. పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. పోలీస్ సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తున్నారని ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. శత్రువులతో పోరాడుతూ రక్షణ కల్పిస్తున్నారని సూచించారు. 1959 అక్టోబర్ 21వ తేదీన లడక్ సరిహద్దు ప్రాంతంలో హాట్‌స్ప్రింగ్ ప్రాంతం వద్ద జరిగిన జవానుల విరోచిత పోరాటాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. విధుల నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు ప్రతి ఒక్కరికి నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. జిల్లాలో ఉన్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ సహకారాలు అందించడానికి జిల్లా ఎస్పీతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో నేరస్తుని దాడిలో అమరుడైన కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజల తరపున జిల్లా పోలీస్ శాఖ తరపున ఘనమైన నివాళి ఘటిస్తున్నానని తెలిపారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నక్సలైట్ల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు. ప్రభుత్వ సహాయంతో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు, మునుముందు కూడా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్క చేయక పని చేస్తామని అన్నారు. గుండెలు పిండేసే సంఘటనను సైతం లెక్క చేయక అసాంఘిక శక్తులు తో పోరాడి కుటుంబాలను సైతం వదిలి విరోచిత పోరాటం చేశారని అన్నారు. శాంతి భద్రతలను కాపాడటం కోసం పోలీసు సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తూ వారి జీవితాలను సైతం లెక్కచేయడం లేదు, ప్రజలకు భద్రత భావం కల్పిస్తున్నామని, రాత్రి, పగలు, ఎండ, వాన లాంటి వాతావరణ పరిస్థితులను లెక్క చేయక ముందుకు సాగుతున్నారని చెప్పారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తాము, పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు పౌరులు అధికారులు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అందరూ భాగస్వాములై అమరవీరులకు నివాళులు ఘటించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో స్మృతి పరేడ్ కమాండర్ గా ఆర్ఎస్ఐ అశోక్ వ్యవహరించగా, జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి 191 మంది పోలీస్ అమరుల పేర్లను స్మరించారు. పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో నివాళి ఘటించారు కల్పించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పి నర్సింహా చారి, డిఎస్పి రవి, ఎవో మంజు భార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, సిఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణా రెడ్డి, ప్రతాప్, సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్, ఆర్ఐలు ఎం.అశోక్, కె అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరికె చెరువు కబ్జాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

## హైడ్రా కు పిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని126వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని భూదేవి హిల్స్‌లో ఉన్న పరికె చెరువు కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి భూదేవి హిల్స్‌ను సందర్శించి, చెరువును కబ్జా చేసే వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మరియు హైడ్రా కమిషనర్ ని కోరారు. అలాగే, చెరువు చుట్టూ కంచ వేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, లక్ష్మ రెడ్డి, గోరె భాయ్, నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ చంద్రయ్య , బేకు శ్రీనివాస్, పండరి, సోమన్నా శ్రీధర్ రెడ్డి, ఎం.డి. జాకీర్, సంతోష్, ఎం.డి. లాయక్, పెరిక శివ, భరత్ గౌడ్, వేణు గౌడ్, పిల్లి అంజనేయులు, మహిళా నాయకులు కౌసల్య, అనిత రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## 60 వేల రూపాయలతో వెల్దేవి నుండి గోవిందపురం పొలిమేర వరకు రోడ్డు పోసిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్

రైతులకు అండగా నిలిచిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్

నీలగిరి వార్త అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తండ్రి మల్లయ్య తన సొంత ఖర్చులతో 60 వేల రూపాయలు వెల్దేవి నుండి గోవిందపురం(కమ్మ గూడెం)పొలిమేర వరకు రోడ్డు కు మొరంపోసి మానవత్వం చాటుకున్నారు.గత రెండు నెలల నుండి అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో రాకపోకలకు ఇబ్బందిగా మారిన దారిని చూసిన కొంతమంది వ్యక్తులు వారికి సమాచారం అందించగా ప్రజాసేవకే నేనున్నానంటూ.. ముందుకొచ్చిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్..గ్రామస్తులు రైతులు పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోయారు.ఇంతకు ముందు రైతులు,వ్యవసాయ కూలీలు అటుగా వెళ్లాలంటేనే వెళ్లి పరిస్థితి లేకుండే..వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వడ్ల మార్కెట్ కు ట్రాక్టర్ యజమానులు గుంతలు,మడుగులు,బురద మాయంతో ఉన్న రోడ్డు దారిని చూసి ప్రజలకు భయమేసేదని గుర్తు చేశారు.ఎన్ని ఊర్లు మారిన మా ఊరు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.నిత్యం కూలీలు వ్యవసాయ పనుల కొరకు వస్తు పోతుంటారని అన్నారు.గ్రామస్తులు, వాహనదారులు వెల్దేవి గ్రామం నుండి ఏ మండలానికి పోదామన్నా రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు.వెల్దేవి నుండి మానాయకుంట,వెల్దేవి నుండి అజింపేట వరకు ఎటు చూసినా రోడ్లతో ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు తెలియజేశారు.ఈ సందర్భంగా 60 వేల రూపాయలతో"దాత నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...ఉన్న ఊరు కన్నతల్లి అనే నినాదం..దృష్టిలో పెట్టుకొని మన ఊరికి ఏదో ఒకటి మంచి పని చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చానని అన్నారు.రైతులు,వ్యవసాయ కూలీలు,అటుగా వెళ్లే వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికావద్దని దృష్టితో 20 ట్రిప్పుల ట్రిప్పర్లతో మట్టి మొరం పోపియడం చేయడం జరిగిందని అన్నారు.మొరం దాత నిమ్మల శ్రీనివాస్ గౌడ్ కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామరైతులు,మహిళలు,కూలీలు,ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

పోలీస్ అమరవీరుల త్యాగంమరవరాని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి అన్నారు.పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారని, భారత చైనా సరిహద్దులోని అక్షయ్ చిన్ ప్రాంతంలో 16 అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచి పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ అమర జవానుల త్యాగాలకు ప్రతికగా మన మధ్య నిలిచి ఉందని, దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటాము. 1959 అక్టోబర్ 21న డిఎస్పి కరణ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలాలు సియాచేన్ భూభాగ ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్పి దళం ఆట స్ప్రింగ్ ప్రాంతంతో దీటుగా ఎదురొడ్డు పోరాడింది ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## సూర్యాపేటలో ఘనంగా దీపావళి వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నరక చతుర్దశి, దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే తలంటు స్నానాలు చేసి నూతన పట్టు వస్త్రాలు ధరించి, కుటుంబ సమేతంగా ఒకచోట చేరి పాటలు పాడి నివాళులు ఇచ్చుకున్నారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు, బంతిపూలతో తోరణాలు కట్టి వేడుకలు నిర్వహించుకున్నారు. సాయంత్రం వేళ లక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. రాత్రివేళ పెద్ద ఎత్తున నరకాసురుని సంహరించిన రోజున పురస్కరించుకొని బాణ సంచాకాల్చారు. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా రెండో రోజు కేదారేశ్వర వ్రతం నిర్వహించుకున్నారు. నూతనగా పెళ్లి అయిన దంపతులు అత్తవారింటిలో కేదారేశ్వర వ్రతంలో పాల్గొన్నారు. చీకటి ప్రారదోలి వెలుగులు నింపాలని కోరుచు ఇంటి ముంగిట మట్టి, రంగురంగుల దీపపు ప్రమిదలు ఏర్పాటుచేసి నువ్వుల నూనెతో దీపాలు వెలిగించారు. జిల్లా వ్యాప్తంగా కులమతా లకతీతంగా రెండు రోజులపాటు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. బాణాసంచా దుకాణాలు, పూల దుకాణాలు, స్వీట్ షాపులలో రద్దీ ఎక్కువగా కనిపించింది. రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సవాలతో పండుగను నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు..








## 60 వేల రూపాయలతో వెల్దేవి నుండి గోవిందపురం పొలిమేర వరకు రోడ్డు పోసిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్

రైతులకు అండగా నిలిచిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్

నీలగిరి వార్త అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తండ్రి మల్లయ్య తన సొంత ఖర్చులతో 60 వేల రూపాయలు వెల్దేవి నుండి గోవిందపురం(కమ్మ గూడెం)పొలిమేర వరకు రోడ్డు కు మొరంపోసి మానవత్వం చాటుకున్నారు.గత రెండు నెలల నుండి అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో రాకపోకలకు ఇబ్బందిగా మారిన దారిని చూసిన కొంతమంది వ్యక్తులు వారికి సమాచారం అందించగా ప్రజాసేవకే నేనున్నానంటూ.. ముందుకొచ్చిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్..గ్రామస్తులు రైతులు పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోయారు.ఇంతకు ముందు రైతులు,వ్యవసాయ కూలీలు అటుగా వెళ్లాలంటేనే వెళ్లి పరిస్థితి లేకుండే..వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వడ్ల మార్కెట్ కు ట్రాక్టర్ యజమానులు గుంతలు,మడుగులు,బురద మాయంతో ఉన్న రోడ్డు దారిని చూసి ప్రజలకు భయమేసేదని గుర్తు చేశారు.ఎన్ని ఊర్లు మారిన మా ఊరు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.నిత్యం కూలీలు వ్యవసాయ పనుల కొరకు వస్తు పోతుంటారని అన్నారు.గ్రామస్తులు, వాహనదారులు వెల్దేవి గ్రామం నుండి ఏ మండలానికి పోదామన్నా రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు.వెల్దేవి నుండి మానాయకుంట,వెల్దేవి నుండి అజింపేట వరకు ఎటు చూసినా రోడ్లతో ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు తెలియజేశారు.ఈ సందర్భంగా 60 వేల రూపాయలతో"దాత నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...ఉన్న ఊరు కన్నతల్లి అనే నినాదం..దృష్టిలో పెట్టుకొని మన ఊరికి ఏదో ఒకటి మంచి పని చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చానని అన్నారు.రైతులు,వ్యవసాయ కూలీలు,అటుగా వెళ్లే వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికావద్దని దృష్టితో 20 ట్రిప్పుల ట్రిప్పర్లతో మట్టి మొరం పోపియడం చేయడం జరిగిందని అన్నారు.మొరం దాత నిమ్మల శ్రీనివాస్ గౌడ్ కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామరైతులు,మహిళలు,కూలీలు,ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.




## కొండమల్లేపల్లిలో పండుగ పూట విషాదఛాయలు

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

భార్య భర్తలు గొడవపడి భర్త ఇంటి నుండి వెళ్లిన కొద్దిసేపటికి క్షణిక ఆవేశంలో భార్య తన ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్యకు పాల్పడిన హృదయ విదారకర ఘటన సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన కుంచాల రమేష్ నాగలక్ష్మి అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి కొండమల్లేపల్లికి వచ్చి జీవనం సాగిస్తున్నారు. రమేష్ ఇళ్లకు రంగులు వేసే మేస్త్రిగా పనిచేస్తూ సాఫీగా జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో రమేష్ మేస్త్రి కావడంతో నిత్యం ఉదయం ఇంటి నుంచి వెళ్లి రాత్రి వస్తున్నాడు. దీంతో భర్త రమేష్ పై అనుమానం పెంచుకున్న నాగలక్ష్మి తరచూ భర్తతో గొడవ పడేది. ఈ క్రమంలో ఆదివారం ఇద్దరి మధ్య తీవ్రంగా గొడవ జరగడం తో విసుగు చెందిన రమేష్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అనంతరం తన చరవాణి స్విచ్ ఆఫ్ చేశాడు. దీనితో భయానికి గురైన నాగలక్ష్మి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి సీసీ కెమెరాలు తనిఖీ చేసిన రమేష్ జాడ తెలియజేయలేదు. దీంతో పోలీసులు నాగలక్ష్మి కి ధైర్యంగా ఉండమని చెప్పి సోమవారం తిరిగి రమేష్ ఆచూకీ కోసం ప్రయత్నిస్తామని చెప్పి వెళ్లారు. భయానికి గురైన నాగలక్ష్మి తన భర్త ఏమైనా అగైత్యానికి పాల్పడతాడని భావించిన నాగలక్ష్మి క్షనికావేశంలో తెల్లవారుజామున వారి ఇద్దరు పిల్లలు అవంతిక (10), భవన సాయి (7) ల గొంతు నలమి చంపి అనంతరం తాను కూడా ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. రమేషు చరవాణి స్విచ్ ఆఫ్ చేయకుంటే బాగుండని, ఫోన్ కలవకపోవడంతో భయానికి గురైన నాగలక్ష్మి ఇంతటి అగత్యానికి పాల్పడినట్లు మృతుని బంధువులు వాపోయారు. రమేష్ కు తన మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అనంతరం నాగలక్ష్మి ని వివాహం చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. తల్లిదండ్రుల పొరపాటుకు ముక్కు పచ్చులారని ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. పండుగ పూట ఓకే ఇంట్లో ముగ్గురు మృతి చెందడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర మనోవేదన చెందారు.



## దానాలన్నింటిలో అన్నదానం గొప్పది

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

అమావాస్య తిథి సందర్భంగా మంగళవారం కొత్త బస్టాండ్ లో లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 5 వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ వెంపటి రవితేజ, ఆర్ ఎస్ యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలకన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని అన్నారు. ఎన్నో వేల జన్మలకు గానీ మానవజన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. అమావాస్య నాడు పితృదేవతలకు పూజలు చేసి వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని పండితులు చెప్తున్నారని అన్నారు. ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ, ఐపిసిలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్ దాతలు చందా వెంకన్న, ఎన్ ఆర్ ఐ క్లబ్ ట్రెజరర్ ఇమ్మడి శ్రీనివాస్, గర్నె ఏకాంబరం (ఆర్టిసి) తదితరులు పాల్గొన్నారు.




## ఇదే నా పరిశుభ్రత.. బంగారుగడ్డ కభ్రస్థాన్ ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు-

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 21

పట్టణంలోని బంగారుగడ్డ కబరస్థాన్ ప్రధాన రోడ్డుపై చిన్నపాటి వర్షానికే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కబరాస్థాన్ ఎదుదూరుగా ఉన్న ప్రధాన రహదారిపై సరైన డ్రైనేజీ లేక చిన్నపాటి వర్షానికే నీరు రోడ్లపై నిలచి, వాహనాలు మురుగునీటిలో కిందపడి ఎన్నో ప్రమాదాలు జరగడమే కాకుండా, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. సీజన్ వ్యాధులపై ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్న, ఈ డ్రైనేజీలు లేక రోడ్డుపైనే మురుగునీరు ప్రవహించడంతో, ఆ మురుగునీరు ఎటు పోలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు నిత్యం ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి, డ్రైనేజీ ని ఏర్పాటు చేసి, ప్రజల ఆరోగ్యం కాపాడాలని ప్రజాసంఘాల నేతలు, వాహదారులు కోరుతున్నారు



## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ ప్రాంతాలను మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర వైద్య సేవలు మరింత విస్తరిస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని ఎరువ్వేన్ గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 150 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి 20 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రెసిడెంట్ ఇడం రాములు, జెడ్ సి వనం శ్రీనివాసులు, డాక్టర్ పి జె సామ్సన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఘురాం నాయక్, కృష్ణయ్య ఫార్మసీ ఆఫీసర్, జి. పురంధర్ డబ్ల్యూటీ, జి సత్య కృపా, ఏఎన్ఎం, కే .పద్మ, సెకండ్ ఏఎన్ఎం, కె .వినీత ఆశా వర్కర్స్ కే .వినీత జి. అలివేలు, ఎండి ,జుబేదా, అటెండర్ మొహమ్మద్ సాల్తానా,




## వేగవంతంగా గ్రీనరీ పనులను పూర్తి చేయండి

కుడా వైస్ చైర్మన్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్. కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో పనుల పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వేగవంతంగా గ్రీనరీ పనులను పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం కాకతీయ మ్యూజికల్ గార్డెన్ (కే ఎం జీ)లో కొనసాగుతున్న పనులను వైస్ చైర్మన్ క్షేత్ర స్థాయి లో వాటి పురోగతిని పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కుడా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు దాదాపు గా పూర్తి అయిన దృష్ట్యా మిగిలిన ప్యాచ్ వర్క్ పనుల పూర్తి పై దృష్టి సారించి గ్రీనరీ పనులను పూర్తి చేసి త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో కుడా హార్టికల్చర్ అధికారి ఆసిఫ్ తో పాటు ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడి ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆవరణలో జరిగిన రాష్ట్ర బార్ ఆసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర బార్ సోసియేషన్ ఉపాధ్యక్షుడిగా నంద రమేష్ ఎన్నిక, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న నంద రమేష్ తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవం

- పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్.
- ఎల్లారెడ్డి గౌడ సంఘం నాయకులు- గౌడ సంకల్పానికి, భక్తికి నిదర్శనం!- ఎల్లారెడ్డిలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా ఆధ్యాత్మిక శోభ!- కామారెడ్డి జిల్లా, ఎల్లారెడ్డి పట్టణం గౌడ సంకల్పానికి, భక్తి పారవశ్యానికి ప్రతీకగా నిలుస్తూ,

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి పట్టణం, గౌడ్ల గడ్డపై శ్రీ రేణుకా ఎల్లమ్మ – జమదగ్ని ఛాయా ప్రతిష్ఠాపన మహోత్సవం అపూర్వ రీతిలో జరగనుంది. ఈ నెల 24-10-2025 శుక్రవారం నుండి 28-10-2025 మంగళవారం వరకు (5 రోజులు) భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గౌడ సం ఘం (గౌడ్ల గడ్డ) ఆధ్వర్యంలో నభూతో న భవిష్యత్తు అన్న విధంగా నిర్మించిన ఈ దివ్యాలయంలో, ఆలయ నిర్మాణంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ కీలక పాత్ర పోషించారు. ఆయన పట్టుదల, గౌడ సంఘం సభ్యుల సమష్టి కృషితో ఈ మహోత్సవం ఇంత వైభవంగా నిర్వహించబడుతోంది.విస్తృతమైన కార్యక్రమాలు: 24-10-2025 (శుక్రవారం): ఉదయం 9:30 గంటలకు గోపూజ, గణపతి పూజ, సుప్రభాత శుద్ధి, పుణ్యాహవచనం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ వంటి ప్రాథమిక పూజా కార్యక్రమాలు జరుగుతాయి. 25-10-2025 (శనివారం): పవమాన, శని, మాల మంత్ర పారాయణాలు, మహాన్యాసం, స్వస్తి హెూమం, రాజోపచార పూజ వంటి శివాచార్య రుత్విక్‌ల ఆధ్వర్యంలో విశేష పూజలు. 26-10-2025 (ఆదివారం): ఉదయం 11:30 గంటలకు మూల మంత్ర జప దైవస్తుతి, యంత్ర ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, జీర్ణోద్ధారణ దేవాలయాలు, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి ప్రతిమలకు మహా అభిషేకం జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు గ్రామ దేవతల చల్లపోచమ్మ బోనాలు, రాత్రికి ఒగ్గు కథాగానం. 27-10-2025 (సోమవారం): ఉదయం 11:00 గంటలకు కుంకుమార్చన, సాయంత్రం పొట్టం పట్టి, రాత్రి గణ గోత్రం తంతు. 28-10-2025 (మంగళవారం): ఉదయం 10:45 గంటలకు శ్రీ రేణుకా ఎల్లమ్మ – జమదగ్ని కళ్యాణ



మహోత్సవం కన్నుల పండుగగా జరుగుతుంది. మధ్యాహ్నం 1:00 గంటలకు లక్ష భోజనం (మహా అన్నదానం), సాయంత్రం 5:00 గంటలకు పోచమ్మ బోనాలు, పగటి వేషాలు జరుగుతాయి. 29-10-2025 (బుధవారం): ఉదయం 4:00 గంటలకు ఘనపూర్ణాహుతి, నవగ్రహ హెూమం, చక్ర తీర్థము వంటి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మహోత్సవాలకు గౌడ సం ఘం (గౌడ్ల గడ్డ), ఎల్లారెడ్డి పట్టణం, జి. కామారెడ్డి తరపున గౌరవ అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు జి. మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రి శ్రీమతి డి. సీతక్క , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ లను ఆహ్వానించారు. ప్రాశస్త్య పూర్వక కార్యక్రమాలు: ఈ ఉత్సవాలలో భాగంగా రాత్రి 7 ది15 నుండి నాలమలరాజశేఖర్ గౌడ్ బృందం నుండి ఎల్లమ్మ తల్లి ఒగ్గు కథా ప్రతి రోజు కలదు. ప్రజ్ఞా పూర్వక పురాణాలచేత ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు, పల్లకీ సేవలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడతాయి. గౌడ సోదరులు, భక్తులు ఈ దివ్యమైన ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని, అమ్మవారి దివ్యాశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఆలయం నిర్మాణం కోసం గౌడ సంఘం నాయకులు ప్రశాంత్ గౌడ్ రెండు సంవత్సరాల నుంచి ఎంతో కృషి చేశారు.

# చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

- జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పేకాట ఆడినందుకు 469 మందిపై కేసులు నమోదు. - జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర వెల్లడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా జూదం (పేకాట) ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించారు. తేదీ 18.10.2025 నుండి ఇప్పటివరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన ఈ దాడుల్లో మొత్తం 82 కేసులు నమోదు చేసి 469 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి పోలీసులు ?10,40,089/- నగదు, 321 మొబైల్ ఫోన్లు, 45 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ,పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు వ్యక్తి, కుటుంబం మరియు సమాజానికి ఘోరమైన హాని కలిగిస్తాయి. ఇవి వ్యక్తులను అప్పుల్లో నింపి ఆర్థిక విధ్వంసానికి గురి చేస్తాయి. కుటుంబాల్లో ఘర్షణలు, నిరాశ, అనాథత్వ భావనలు ఏర్పడతాయి మరియు దారుణ పరిణామాలైన ఆత్మహత్యల వరకూ దారితీయవచ్చు. ఆత్మీయుల భావోద్వేగం, పిల్లల భవిష్యత్తు ం ఇవన్నీ జూదం వల్ల ప్రమాదంలో పడతాయి అని ఎస్పీ తెలిపారు.జూదం మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యక్రమాలను నిరోధించడం అందరి సామాజిక బాధ్యత. కుటుంబ శ్రేయస్సు, సమాజ భద్రత కోసం ఇటువంటి కార్యకలాపాల నుండి పూర్తిగా దూరంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే గ్రామాలు, పట్టణాలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లు, బహిరంగ ప్రదేశాల్లో జూదం (పేకాట) లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిసినా లేదా ఎవరు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉన్నా, వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 86133, 100 డయల్ లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# పత్తి రైతులు సీసీఐ లో పత్తి అమ్ముకోవడానికి గాను స్లాట్ బుకింగ్ తప్పని సరి

- :జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి: పత్తి రైతులు లో పత్తి అమ్ముకోనుటకు గాను స్లాట్ బుకింగ్ తప్పని సరి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పత్తి రైతులు లో పత్తి అమ్ము,కునుటకు ముందుగా కాపాస్ కిసాన్ ఆప్ తమ సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలి. ముందుగా రైతు నమోదు చేసుకోని,తర్వాత స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. జిల్లాలోని మద్నూర్ లో గల జిన్నింగ్ మిల్లు కృష్ణా నాచురల్ ఫైబర్ జిన్నింగ్ మిల్లును ముందుగా %జజ×% వారు %వా%1 లో ఎన్నుకొన్నారు. కావున ముందుగా ఈ జిన్నింగ్ మిల్లు మాత్రమే కనబడుతుంది.రైతులు స్లాట్ బుకింగ్ చేసి ఏ రోజు అనేది తేదీ పైన క్లిక్ చేస్తే ఆమోదం వస్తుంది.ఒక వేళ రైతులు చేసుకొని యెడల ఆ గ్రామం %ూజూా% ల వద్దకు గానీ,మండల వ్యవసాయ అధికారుల వద్దకు లేదా జిల్లాలోని ఏ %ూవీజం% వద్దకు వెళ్ళిన స్లాట్ బుకింగ్ చేసి ఇస్తారు. దీనికి స్మార్ట్ ఫోన్ ఉండాలి. స్మార్ట్ ఫోన్ లేని యెడల సంబంధిత అధికారులు వద్దకు వెళ్తే రైతులకు %ూూ% వస్తుంది దానిని రైతులు అధికారులకు చెప్పిన యెడల వారు స్లాట్ బుకింగ్ చేస్తారు. రైతులకు మెసేజ్ రూపంలో ఆమోదం వస్తుంది.స్లాట్ బుకింగ్ లేకుండా %జజ×% లో అమ్ముకోవడానికి వీలు లేదు. కావున పత్తి రైతులు %జజ×% లో అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకోండి. 8% మాత్రమే తేమ ఉండేవిధంగా మంచిగా అరబెట్టుకుని రూ.8110/- %మీూ% ధర పొందగలరని ఈ సందర్భంగా ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఎమ్మెల్యే మదన్‌మోహన్ సంకల్పంతో ఎల్లారెడ్డి పెద్ద చెరువు వాకింగ్ ట్రాక్ పూర్తి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది. స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్ ప్రత్యేక చొరవతో చేపట్టిన ఎల్లారెడ్డి పెద్ద చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం పట్టణ నడిబొడ్డున ఉన్న పెద్ద చెరువును సుందరీకరించాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ సంకల్పించారు. ఇందులో భాగంగానే చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులను వేగవంతం చేయించారు. ఈ వాకింగ్ ట్రాక్‌తో ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో నడవడానికి, స్వచ్ఛమైన గాలి పీల్చడానికి చక్కటి ప్రదేశం అందుబాటులోకి వచ్చింది. ట్రాక్ నిర్మాణంతో పాటు చెరువు చుట్టూ లైటింగ్, పచ్చదనం పెంపు వంటి సుందరీకరణ పనులు కూడా చేపట్టారు. ప్రజావసరాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన వాకింగ్ ట్రాక్‌ను పూర్తి చేయించిన ఎమ్మెల్యే మదన్‌మోహన్ రెడ్డికి పట్టణ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్రాక్ ప్రారంభోత్సవానికి త్వరలోనే ఏర్పాట్లు చేయనున్నట్లు సమాచారం



# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

- సాయిరాం యాదవ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**



లింగంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరాం యాదవ్ ప్రజలందరికీ, ముఖ్యంగా లింగంపేట్ మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీపావళి పండుగ చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, నూతన వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ దీపాల పండుగను జరుపుకోవాలని సాయిరాం యాదవ్ కోరారు.

# బిఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మనవరాలి నామకరణ వేడుకలో పాల్గొన్న

ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**నీలగిరి వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి:ది**

బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు (ఎంపీ) వద్దిరాజు రవిచంద్ర గారి మనవరాలి నామకరణ మహోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అయిన జాజాల సురేందర్ పాల్గొన్నారు. వద్దిరాజు రవిచంద్ర గారి కుటుంబాన్ని కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జాజాల సురేందర్ మాట్లాడుతూ, చిన్నారికి మంచి భవిష్యత్తు ఉండాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమం సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరియు వారి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# వృద్ధాశ్రమానికి చేయూత

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

ఓవనస్థలిపురం డి మార్ట్ వెనుక ఉన్న రెడీ టు సర్వే వృద్ధాశ్రమానికి పాప వెంకటరెడ్డి- రమాదేవి దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకు షెటర్స్ మంగళవారం పంపిణీ చేశారు. గత వారం రోజుల క్రితం తమ కూతురు నీలిమ పుట్టినరోజు సందర్భంగా .10 వేల రూపాయల విలువగల నిత్య అవసర వస్తువులను పంపిణీ చేశారు. వనస్థలిపురం లైన్స్ క్లబ్ మెంబర్స్ సమక్షంలోనే ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం లైన్స్ క్లబ్ చైర్మన్ నందకిషోర్, కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి నరసింహులు, జెసి దూరయ్య, సభ్యులు రాంప్రసాద్, సాంబశివరావు, మిద్దెల మల్లేశం గౌడ్లు పాల్గొన్నారు. పాప వెంకట్రెడ్డి అల్లుడు రాజేష్, మనవరాలు కన్విక శ్రీ పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత: వేములపల్లి ఎస్సై డి. వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 21**

మండలంలోని రావులపెంట గ్రామ శివారులోని మూసి వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు. దోసపాడు గ్రామానికి చెందిన సద్దల వెంకన్న, సింగనూరు పాలెం చెందిన ఒగ్గు కిరణ్ కుమార్. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు



# 'జాగృతి జనం బాట' గొప్ప ప్రజాకార్యక్రమం: కామారెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు ఎదురు గట్ల సంపత్ కుమార్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

జాగృతి జనం బాట కార్యక్రమం ఒక గొప్ప ప్రజాకార్యక్రమమని కామారెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు ఎదురు గట్ల సంపత్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మరియు వాటి పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాగృతి జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత దగ్గరగా వెళ్లడానికి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# పేకాటరాయుళ్లపై కొరడా జులిపించిన

ఎల్లారెడ్డి పోలీసులు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

దీపావళి పండుగ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణం మరియు పరిసర గ్రామీణ ప్రాంతాలలో పేకాట ఆడుతున్న వారిపై ఎల్లారెడ్డి పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లింగారెడ్డిపేట్, మల్కాపూర్, కళ్యాణి వెలుట్లపేట, మౌలాన్ఖేడ్ మరియు సాతెల్లి గ్రామాలలో జూదం ఆడుతున్న వారిని పట్టుకున్నారు.మొత్తం 6 కేసులు నమోదు చేసి 51 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి రూ.27,780 నగదు, 26 మొబైల్ ఫోన్లు, 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ శ్రీ మహేష్ గారు తెలిపారు.



# కామారెడ్డి-ఎల్లారెడ్డి బస్సులు పునఃప్రారంభం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపల్లి బ్రిడ్జి వద్ద మరమ్మతులు పూర్తవడంతో కామారెడ్డి - ఎల్లారెడ్డి మార్గంలో బస్సు సేవలు తిరిగి పునఃప్రారంభమయ్యాయి.వర్షాల వల్ల లింగంపల్లి వంతెన దెబ్బతినడంతో ఈ మార్గంలో బస్సు రాకపోకలు నిలిచిపోయాయి. మరమ్మతు పనులలో జాప్యం జరగడంతో, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కాంట్రాక్టర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనులు త్వరగా పూర్తి కావడంతో, ఈ రోజు నుండి బస్సులు తిరిగి నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



# నూకలమర్రిలో వాలీబాల్ గ్రామస్థాయి టోర్నమెంట్ ముగిసిన క్రీడలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దీపావళి పండుగ సందర్భంగా గత రెండు రోజులుగా జరుగుతున్న నూకలమర్రి గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా వచ్చిన మాజీ సర్పంచ్ పెండ్యాల తిరుపతి మరియు దొంతుల సంజీవ్ మరియు వేములవాడ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొత్తూరి నరేష్ హాజరు కావడం జరిగింది గెలిచిన జట్టుకు మొదటి బహుమతిగా 3000 వేల రూపాయలు దొంతుల సంజీవ్ ఇవ్వడం జరిగింది అదే విధంగా రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 2000 వేల రూపాయలు పెండ్యాల తిరుపతి ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో క్రీడాకారులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరు అయి టోర్నమెంట్ ను విజయవంతం చేయడం జరిగింది అని నిర్వాహకులు తెలిపారు.



# దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన నాగిరెడ్డిపేట్

- బీఆర్ఎస్ నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, మనోహర్ రెడ్డి, కృష్ణ మోతి, శీను, రాజిరెడ్డి, దుర్గారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దీపక్ రెడ్డి, సంతోష్ గౌడ్, వంశీ గౌడ్ తదితర నాయకులు మాట్లాడుతూ"చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పండుగ, మండలంలోని ప్రతి కుటుంబంలోనూ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, సిరి సంపదలను నింపాలని" ఆకాంక్షించారు. ఈ దీపాల కాంతులు ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు, ఉల్లాసాన్ని తీసుకురావాలని వారు కోరారు. ప్రజలంతా సురక్షితంగా, సంతోషంగా పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని గ్రామస్థులు ఆర్ఎస్ఎస్ వాలంటీర్ల ఆగ్రహం..

## దీపావళి రోజున కాషాయ జెండా తొలగింపు వివాదం

### నాగారంలో ఉద్రిక్తత..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో దీపావళి పర్వదినాన చోటు చేసుకున్న ఒక సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అప్సాన ఆదేశాల మేరకు, గ్రామంలోని పొట్టిగుట్టపై ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు ఏర్పాటు చేసిన కాషాయ జెండాను (భగవజ్జండా) అనుమతి లేకుండా తొలగించారంటూ గ్రామస్థులు స్థానిక యువకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, హిందుత్వ భావోద్వేగాలకు, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా భావించే కాషాయ జెండాను పవిత్రమైన దీపావళి పండుగ రోజున తొలగించడం జాతీయ సాంస్కృతిక సంప్రదాయాలను అవమానించడమేనని పలువురు యువకులు సంఘపరులు పేర్కొంటున్నారు. ఈ చర్యపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్థులు, నిరసన తెలిపారు. తాము ఎలాంటి అనుమతులు లేకుండా జెండాను ఏర్పాటు చేయలేదని, దీన్ని తొలగించడం భావోద్వేగాలను రెచ్చగొట్టడమేనని ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు వాపోతున్నారు.

**కార్యదర్శిపై చర్య తీసుకోవాలని డిమాండ్..**

ఈ వివాదాస్పద చర్యకు బాధ్యురాలైన పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అప్సానపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, స్థానిక యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నామని, న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

**కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు ఆలోచన..**

ఘటన గురించి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కి, స్థానిక పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేయాలన్న ఆలోచనలో గ్రామ పెద్దలు, యువకులు ఉన్నారు దీపావళి పర్వదినాన చోటుచేసుకున్న ఈ వివాదం నాగారం గ్రామంలో ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది. పరిస్థితి అదుపు తప్పకుండా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.





# కానిస్టేబుల్ హత్య కేసు నిందితుడు రియాజ్ ఎన్కౌంటర్లో లోమృతి

## - ఆస్పత్రి ముందు స్థానికులు టపాసులు కాలుస్తూ సంబరాలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వివిధ రాష్ట్రంలో 39 కేసులు ఉన్న రౌడీ షీటర్ రియాజ్ మూడు రోజుల క్రితం సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశారు. రెండు రోజులుగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న రియాజ్ను ఆదివారం సారంగాపూర్ శివారులో పట్టుకున్నారు. పట్టుకున్న సమయంలో కొంతసేపు గలాటా జరిగింది. గలాటాలు ఆయనని పట్టుకోవడం వచ్చిన ఒక వ్యక్తికి, తీవ్ర గాయాలు అయ్యాయి. ఎట్టకేలకు రియాజ్ను పోలీసులు పట్టుకొని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతున్న రియాజ్ సోమవారం బాత్రూంకు వెళ్తానని వెళ్లి ఏఆర్ కానిస్టేబుల్ నుంచి గన్ తీసుకొని పోలీసులపై కాల్పులు చేయడానికి ప్రయత్నించగా వెంటనే చేరుకున్న పోలీసులు రియాజ్ పై కాల్పులు జరిపారు. రియాజ్ ఎన్కౌంటర్లో మృతి చెందాడు. రియాజ్ మృతి ప్రమోద్ ఆత్మకు శాంతి కలిగిస్తుందని స్థానికులు ఆసుపత్రి ముందు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. పోలీసుల పనితీరుపై ప్రజల నుంచి అభినందనలు వెలుపడ్డాయి. ఇలాంటి నరహంతకులకు ఎన్కౌంటర్ తగిన శాస్తి అంటూ నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు పెద్ద సంఖ్యలో జనం చేరుకొని సంబరాలు చేసుకుంటున్నారు. రియాజ్ ఎన్కౌంటర్ వార్త తెలుసుకున్న నగర కమిషనర్ పి.సాయి చైతన్య సంఘటన స్థలానికి చేరుకొని ఎన్కౌంటర్ కు తీసిన ఘటన ను ఆరా తీశారు. రియాజ్ ఎన్కౌంటర్ లో మృతి చెందినట్లు డిజిపి శివధర్ రెడ్డి పత్రిక ముఖంగా వెల్లడించారు. శాంతి



భద్రతలకు ఎవరైనా సరే విఘాతం కలిగిస్తే సహించేది లేదంటూ డిజిపి ఈ సందర్భంగా హెచ్చరించారు. నేరస్తులను ఎంతటి వారినైనా కఠినంగా అణిచివేస్తామని డిజిపి హెచ్చరించారు.

# తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి కలెక్టర్ ఎం.హరిత పిలుపు..

## ఈ నెల 25వ తేదీతో ముగియనున్న సర్వే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగియనున్నది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %షఝష్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅ '/వశ్రీఖఅస్త్రుఖఋతీఱఅంఱఅస్త్ర% అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఎం హరిత ఒక ప్రకటనలో తెలియ చేశారు

# కామారెడ్డిలో 18 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో 18 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జిల్లా మార్క్?ఫెడ్ అధికారి మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని బాన్సువాడ మండలం హన్మాజీపేట, బిచ్కుంద మండలం పుల్కల్, పిట్లం మండల కేంద్రం, భిక్కనూరు మండలం అంతంపల్లి, బస్వాపూర్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే మాచారెడ్డి మండలంలోని సోమార్ పేట, రాజంపేట మండలం రాజంపేట, ఆర్గొండ, కొండాపూర్, గాంధారి మండలంలోని ముథోలి, గాంధారి, సదాశివనగర్ మండలంలోని భూంపల్లి, దగ్గి, తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్, తాడ్వాయి, దేమికలాన్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు మొక్కజొన్న పంటను 14శాతం తేమ ఉండేలా ఎండబెట్టాలని సూచించారు. క్వింటాలు మొక్కజొన్నకు రూ.2,400 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని చెప్పారు.



# - రాజన్న సన్నిధిలో అఖండ భక్తి శ్రద్ధల

## మధ్య వైభవోపేతంగా నిర్వహించబడింది

### - ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





తెలంగాణలో ప్రాచీన పావన పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో అక్టోబర్ 19, 20 తేదీలలో శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహాస్వామి వారి ధర్మవిజయయాత్ర మహోత్సాహంగా అఖండ భక్తి శ్రద్ధల మధ్య వైభవోపేతంగా నిర్వహించబడిందని ఈ సందర్భంగా జరిగిన శోభాయాత్ర చంద్రమౌళీశ్వర పూజా కార్యక్రమం మరియు స్వామి వారి అనుగ్రహ భాషణం భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయని మహాస్వామి వారి దివ్యసాన్నిధ్యంతో క్షేత్రం మరింత పవిత్రతను సంతరించుకుందని ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన భక్తజన సమూహానికి ప్రభుత్వాధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు ఆధ్యాత్మిక వేత్తలకు విద్యావేత్తలకు అన్ని వర్గాల ప్రజలకు దేవస్థాన సిబ్బందికి బ్రాహ్మణోత్తములకు ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.అదే విధంగా స్వామి వారు దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి అనేక మూల్యవంతమైన సూచనలు సలహాలు అందజేసి అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా సమర్థవంతంగా కొనసాగించాలనే ఆదేశాలు ఇచ్చినారని వారి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీమతి రమాదేవి ఆర్అండ్ బి అధికారులు ఆలయ అధికారులు మరియు సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ నివాసంలో శృంగేరి జగద్గురు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ విచ్చేసిన శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి స్వామి విచ్చేశారు స్వామి వారికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులు స్వామివారికి పాదపూజ నిర్వహించారు ప్రభుత్వ విప్ కుమారుడు ఆది కార్తీక్ కుటుంబ సభ్యులకు స్వామి వారు ఆశీర్వచనం అందించారు ఇచ్చట కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ప్రజలు పాల్గొన్నారు



# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలను కొనసాగిద్దాం

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**- పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ" అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మన జిల్లాలో ఏడుగురు పోలీసు సిబ్బంది అమరులయ్యారని వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి సంక్షేమానికి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని తెలిపారు.అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది అని చెప్పారు.ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది %-% అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్ మరియు బి. సైదులు %-% అమరులయ్యారని ఎస్పీ తెలిపారు. విధి నిర్వాహణలో ప్రాణత్యాగం చేసిన




వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయడం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు సమయానికి అందేలా చూడడం, మానసిక బలాన్ని అందించడం, ఇవే పోలీస్ అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం నుండి అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో మరియు వీడియో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సందర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, సిఐ లు నరహరి, రామన్, సంతోష్ కుమార్, ఆర్ఐ కు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఎస్ఐ లు, సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేము

**ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**

**రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట్ గ్రామశివారులో పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ పి మహేష్ బి గితే పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగాచందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం ఎస్పీ మహేష్ బి. గితే నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రతినిత్యం ప్రజల రక్షణ కోసం కర్తవ్యదీక్షలో ప్రాణ త్యాగాలు చేసిన యోధుల సేవలు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్పి శేషాద్రిని రెడ్డి సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రమేష్ తో పాటు జిల్లాలోని సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు

**ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి**

**నీలగిరి వార్త**



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకుమరియు జిల్లా ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ దీపావళి పండుగ, మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలు వెల్లివిరియాలని, ప్రజల జీవితాలు మరింత ప్రకాశవంతం కావాలని" ఆకాంక్షించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఈ వెలుగుల పండుగను ఆనందోత్సాహాలతో సురక్షితంగా జరుపుకోవాలని ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి కోరారు.

# వేములవాడ రాజన్న సన్నిధిలో శృంగేరి పిఠాధిపతి ప్రత్యేక పూజలు

**శ్రీ రాజ రాజేశ్వరుడికి అభిషేక పూజలు కోడె మొక్కులు చెల్లింపు ఆలయ విస్తరణ పనుల పరిశీలన కోటి లింగాల దర్శనం పరిశీలన**

**- జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి సోమవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా స్వామివారికి ఆలయంలోకి పూర్ణకుంభంతో అర్చకులు అధికారులు స్వాగతం పలికారు. రాజ రాజేశ్వర స్వామికి పీఠాధిపతి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి శ్రీ రాజ రాజేశ్వరీదేవికి పూజలు చేశారు అలాగే ఆలయ ఆవరణలోని శ్రీ వీరభద్రేశ్వర శ్రీ విఠలేశ్వర శ్రీ నరసింహస్వామి శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత ఆంజనేయ స్వామివారికి జగద్గురు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధు శేఖర భారతి మహాస్వామి పూజలు చేశారు అద్దాల మండపంలో పాదుక పూజ నిర్వహించారు ప్రజాప్రతినిధులు అధికారులకు భక్తులకు ఆశీర్వచనం గావించి, రాజన్నకు ప్రీతి పాత్రమైన కోడె మొక్కును చెల్లించారు. అనంతరం ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు.అక్కడి నుంచి భీమేశ్వరాలయం సమీపంలోని శంకర మఠం ఆవరణలో హెూమం నిర్వహించి కలశ స్థాపన పూజలు స్వామివారు గావించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఓపెన్ స్లాబ్ లో భక్తులకు ఆశీర్వచనం గావించారు ధర్మ విజయ యాత్రలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ ఎస్పీ మహేష్ బి గితే ఏఎస్పీ



శేషాద్రిని రెడ్డి ఆర్డీవో రాధాబాయి ఆలయ ఈఓ రమాదేవి తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు బీజేపీ నాయకులు ప్రతాపరామకృష్ణ కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు బ్రాహ్మణ పూజారులు ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపు**

**ఈనెల 25 తో ముగియనున్న సర్వే.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %ష్షష్.వశ్రీఖఅస్త్రుఋఋ.స్త్రశీఙ.ఱఅ ̄/వశ్రీఖఅస్త్రుఋ-ఋతీఱంఱఅస్త్ర% అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ తెలియ చేశారు.

# కరీంనగర్ జిల్లాలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు చెపట్టబోయే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జనం బాట కార్యక్రమ ఇంచార్జ్ మరియు జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు ఖిల్లా అని అటువంటి కరీంనగర్ జిల్లాలో కవితమ్మ చేపట్టే జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రతి జాగృతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని భవిష్యత్తులో జాగృతి బలోపేతం కోసం కవితక్క కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి మేధావులతో, కవులు కళాకారులతో, వ్యాపార వర్గాలతో, కుల సంఘాల నాయకులతో, ఉద్యోగాలు, నిరుద్యోగులతో సమావేశమై వారి సలహాలు, సూచనల మేరకు తెలంగాణ జాగృతిని ఈ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చబోతుందని వారు అన్నారు.కవితక్క కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడి సమస్యలను తెలుసు కోవడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిస్థితులను కూడ అవగాహన చేసుకుని భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారి పర్యటన దహెూదపడుతుందని వారు అన్నారు.రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లా విచ్చేసిన రూప్ సింగ్ జిల్లా జాగృతి పక్షాన సన్మానం చేసినారు.లినేటి సమావేశానికి జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మహిళా విభాగం కన్వీనర్ అంకం శివరాణి, ఆరోగ్య విభాగం కన్వీనర్ మేకల తిరుపతి, స్టూడెంట్ వింగ్ కన్వీనర్ ఎంఏ రజీ, జాగృతి జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్, పొద్దిల్ల సదసందం, తోగోటి తిరుపతి, సురేందర్ రెడ్డి, దయ్యాల ఓంప్రసాద్, సంగీతారెడ్డి, అపర్ణ, హుస్సేన్, గాలిపెల్లి రత్నాకర, పూసల పవన్, తదితరులు పాల్గొన్నారు.లికరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు చెపట్టబోయే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జనం బాట కార్యక్రమ ఇంచార్జ్ మరియు జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు ఖిల్లా అని అటువంటి కరీంనగర్ జిల్లాలో కవితమ్మ చేపట్టే జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రతి జాగృతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని భవిష్యత్తులో జాగృతి బలోపేతం కోసం




కవితక్క కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి మేధావులతో, కవులు కళాకారులతో, వ్యాపార వర్గాలతో, కుల సంఘాల నాయకులతో, ఉద్యోగాలు, నిరుద్యోగులతో సమావేశమై వారి సలహాలు, సూచనల మేరకు తెలంగాణ జాగృతిని ఈ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చబోతుందని వారు అన్నారు.కవితక్క కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడి సమస్యలను తెలుసు కోవడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిస్థితులను కూడ అవగాహన చేసుకుని భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారి పర్యటన దహెూదపడుతుందని వారు అన్నారు.రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లా విచ్చేసిన రూప్ సింగ్ జిల్లా జాగృతి పక్షాన సన్మానం చేసినారు.నేటి సమావేశానికి జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మహిళా విభాగం కన్వీనర్ అంకం శివరాణి, ఆరోగ్య విభాగం కన్వీనర్ మేకల తిరుపతి, స్టూడెంట్ వింగ్ కన్వీనర్ ఎంఏ రజీ, జాగృతి జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్, పొద్దిల్ల సదసందం, తోగోటి తిరుపతి, సురేందర్ రెడ్డి, దయ్యాల ఓంప్రసాద్, సంగీతారెడ్డి, అపర్ణ, హుస్సేన్, గాలిపెల్లి రత్నాకర, పూసల పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పేషంట్లకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ వరంగల్ వాస్తవ్యులు పోమార్ శ్రీనివాస్ లక్ష్మి దంపతులు అమావాస్య సందర్భంగా అందించిన సహకారంతో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఉన్న 60 మంది ఇన్ పేషంట్లకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు పొలాస రాజేందర్ నక్క వేణు చింతపంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నేటి యువత కు స్ఫూర్తి , కేవలం 27 సం....ల వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన దేశభక్తుడు,అమరవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ ......

**ఆయన కు ఇవే మా ఘన నివాళులు షేక్ గాలిబ్ షహీద్**

## మాతృ భూమి స్వాతంత్ర్య సంగ్రామంలో ఉరికంబం ఎక్కిన అమరవీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ (1900-1927)

(1900-1927)

(125వ జయంతి సందర్భంగా.....)

మార్కాపురం అక్టోబర్ 21 నీలగిరి వార్తా ప్రతినిధి



మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవ శంఖారావం పూరించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షాజహాన్‌పూర్ లోని సంపన్న జమీందారి కుటుంబంలో జన్మించారు. తల్లితండ్రులు మజహరున్నిసా బేగం, షఫీఖుల్లాఖాన్. చిన్ననాటి నుండే మంచి చదువరి అయిన తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకున్న అష్ఫాఖ్ ఉర్దూ కవిగా రూపొందారు. ఉన్నత పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తంచేశారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితుల్కెన ఆయన 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' అధ్యక్షులు రాంప్రసాద్ బిస్మిల్ పరిచయం కోసం పరితపించారు. ఆర్యసమాజానికి చెందిన బిస్మిల్ తొలుత విప్లవ సంఘంలో అష్ఫాఖ్‌కు సభ్యత్వం ఇవ్వడానికి సంశయించారు. అష్ఫాఖ్ పట్టుదల, విప్లవోద్యమం పట్ల గత నిబద్ధత వలన 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్'లో ఆయనను చేర్చుకోక తప్పలేదు. బిస్మిల్ నేతృత్వంలో జరిగిన పలు యాక్షన్‌లలో అష్ఫాఖ్ చురుగ్గా పాల్గొన్నారు. విప్లవ సంఘానికి ఆయుధాల సమీకరణకు ధనం అవసరం కాగా ప్రభుత్వ ఖజానాను తెస్తున్న రైలు నుండి ధనాన్ని కొల్లగొట్టేందుకు బిస్మిల్ పథకం రూపొందించారు. ఈ పథకం పట్ల అష్ఫాఖ్ తొలుత అయిష్టత వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ఖజనాను అపహరిస్తే ఆంగ్ల ప్రభుత్వం సర్వశక్తులతో విప్లవోద్యమం మీద విరుచుక పడగలదని, బాల్యావస్థలో నున్న విప్లవోద్యమం కోలుకోలేనంత దెబ్బ తినగలదని అష్ఫాఖ్ హెచ్చరించారు. చివరకు ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవం గల ఆయన సహచరుల మెజారిటీ నిర్ణయానికి సమ్మతి తెలిపారు. 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం మీదుగా వెళ్ళే మెయిల్‌లో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను కైవసం చేసుకునేందుకు రూపొందిన పథకాన్ని విజయవంతం చేయడంలో అష్ఫాఖ్ ప్రధాన పాత్రను నిర్వహించారు. ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటిష్ ప్రభుత్వం విప్లవకారుల మీద విరుచుకపడిరది. 'హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' సభ్యుల అరెస్టులు సాగించింది. అష్ఫాఖుల్లా ఏడాదిపాటు అజ్ఞాత జీవితం గడిపిన పిదప స్వగ్రామానికి చెందిన మిత్రద్రోహి కారణంగా ఢల్లీలో అరెస్టయ్యారు. ఈ కాకోరి రైలు సంఘటన విచారణ సమయంలో నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు ఆయన శతవిధాల ప్రయత్నించారు. కాకోరి రైలు సంఘటనకు పూర్తి బాధ్యత తనదంటూ న్యాయవాది సలహాకు భిన్నంగా ప్రీవికౌన్సిల్‌కు రాతపూర్వకంగా తెలిపారు. అంగ్ల న్యాయస్థానం అష్ఫాఖ్‌కు ఆయన సహచరులు మరో ముగ్గురికి ఉరిశిక్షలు విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఆ ఉరిశిక్ష అమలు



కోసం ఎదురు చూస్తూ జైలులో గడిపిన ఆయన 'నా మాతృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి... నాదేముంది నేను ఉండొచ్చు, ఉండక పోవచ్చు' అంటూ ఆకాంక్ష వ్యక్తంచేశారు. చివరకు 1927 డిసెంబర్ 19న ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ జైలులో ఉరిశిక్షను ఆనందంగా ఆహ్వానించిన అష్ఫాఖుల్లా ఖాన్ చిరస్మరణీయులయ్యారు.

# మహబుబ్ వలిని సన్మానించిన పలువురు సామాజిక సేవా కార్యకర్తలు

### భవిష్యత్తులో మరిన్ని సేవా పురస్కారాలు అందుకోవాలి

### సమాజ సేవాపరులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించాలి

మార్కాపురం,అక్టోబర్ 21

నీలగిరి వార్తా ప్రతినిధి.

మార్కాపురం తర్లు పాడు మండలం తుమ్మలచెరువు గ్రామం నివాసి అయినా షేక్ స్మైల్ కాసింబి దంపతులకు మూడవ సంతా నం మహబూబ్ వలి సామాజిక సేవలో 106 అవార్డులు పొందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, సామాజిక సేవకుడు మహబూబ్ వలి ని మంగళవారం న ఆయన నివాసంలో వివిధ రంగాలలోనిమిత్రులుమర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ వలి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ సేవా అవార్డులు మరియు ఉత్తమ సేవ రాష్ట్రపతి అవార్డును.పొందాలని ఇలాంటి వారికి భారత ప్రభుత్వం గుర్తించి సామాజిక స్పృహ ఉన్నవారిని గుర్తించి సేవా పథకాలు ఇవ్వాలని. అప్పుడే సమాజంలో గుర్తింపు.వస్తుందని.ఆకాంక్షించారు..పేదవారికి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అండగా నిలవాలని కోరారు..అనంతరం మహబూబ్ వలి మాట్లాడుతూ పేదవారికి తన శక్తి మేరకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు..ఆర్మీ ఉద్యోగం చేస్తూనే వచ్చే జీతం లో కొంతమేర పేద పిల్లలకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తున్నానని తెలిపారు..పేదలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని అన్నారు..తాను చేసిన సేవలను గుర్తించిన పలు సంస్థలు 2007 సంవత్సరం నుండి ఇప్పటివరకు పలు రకాల అవార్డులు ప్రధానం చేశారని తెలిపారు..ఈ కార్యక్రమం లో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు. దేవలూటి. శంకర్, ప్రముఖ న్యాయవాది.రత్నం,సుబ్బారావు గోనుగుంట్ల శ్రీధర్ గుర్రం శ్రీధర్ పలువురు ప్రజా సంఘం నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.






# ఆదియోగి ఫౌండేషన్ ద్వారా పేదలకు బట్టలు దుప్పట్లు పంపిణీ

### ఆడియో ఈ ఫౌండేషన్ అధ్యక్షులు బొంత ల వెంకటకృష్ణ వారి సహకారంతో

మార్కాపురం అక్టోబర్ 21 నీలగిరి వార్తా ప్రతినిధి

మార్కాపురం దోర్నాల మండలం నంది గూడెం గ్రామంలో ఆదియోగి ఫౌండేషన్ అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ వారి మనవరాలు మణికర్ణిక దాత్రి పుట్టినరోజు సందర్భంగా వారి కుమారులు బొంతల దినేష్ బొంతల దీపక్ కుమార్ చేతుల మీదుగాచెంచుగూడెం నందు సుమారు 500 మందికి బట్టలు మరియు వృద్ధులకు.దుప్పట్లు.వితంతువులకు చీరలు విద్యార్థులకు పలకలు బలపాలు మరియు ప్యాడ్లు మిఠాయిలు.అందజేశారు అనంతరం దిలీప్ కుమార్ మాట్లాడుతూ మా నాన్నగారు బొంతల కృష్ణ ప్రతి సంవత్సరం స్కూల్ విద్యార్థులకు ప్యాడ్లు పలకలు పంపిణీ చేసామని అలాగే నిరుపేదలకు బట్టలు చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు మా ఫౌండేషన్ తరపున పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఎలా చేయడం మాకు ఎంతో ఆనందంగా పేదలలో ఆనందం మాకు ఆశీర్వాదం గా ఉందని వారి ఆశీస్సులు తీసుకొని మరింత ముందుకు వెళ్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు.





# యదేచ్చగా అక్రమ ఇసుక రవాణా ...

### - అధికార పార్టీ నేతల అండ దండలతోనే అక్రమ ఇసుక- చూసి, చూడనట్లుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు

మంత్రాలయం,అక్టోబర్ 21.నీలగిరి వార్త

మంత్రాలయ పుణ్యక్షేత్రంలోని తుంగభద్ర నదిలో ఇసుకను యదేచ్చగా అక్రమార్కులు అధికార పార్టీ అండ దండలతోనే అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులు చూసి, చూడనట్లుగా వ్యవరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇసుక బకాసురులు ఒక ట్రిప్పు 3000 నుండి 4000 వరకు అక్రమ ఇసుకను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటుంటే అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో నిలిచిపోయారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అక్రమదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అక్రమ ఇసుక ట్రాక్టర్ లపై అధికారులు వాటాలు పంచుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఇందులో అధికార పార్టీ నాయకులకు కూడా వాటాలు వెళుతున్నాయని, అందుకే రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులు చూసి, చూడనట్లు వ్యవరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ జీవితం ను పక్కన పెట్టి అక్రమ సొమ్ముకు అలవాటు పడి అక్రమార్కులకు అండగా నిలబడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి వాటిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి తుంగభద్ర నదిని సందర్శించి అధికారులు పై సస్పెండ్ వేటు వేస్తారా? లేదా? అని ప్రజలు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.





# సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు

### సరైన సమాచారం ఇవ్వని రెవిన్యూ అధికారుల పై అప్పీల్

మంత్రాలయం అక్టోబర్ 21 నీలగిరి వార్త

మంత్రాలయం మండల పరిధిలోని రచ్చమర్రి గ్రామానికి చెందిన ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ సలహాదారులు విజయకుమార్ భూ రీసర్వే పై ,ఆర్టీఐ ద్వారా మంత్రా లయం తహశీల్దార్ పౌర సమాచారం అధి కారికి సమాచారం కోరగా దీనిపై పూర్తి సమాచారం వివరాలు అధికారులు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. మంగళవారం ప్రత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ గత నెలలో రీ సర్వే పై ఇతర సమస్యల పై ఆర్టీఐ ద్వారా మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయ అధికారులకు సమాచారం హక్కు చట్టం ద్వారా సమాచారం కోరాగా గత మూడు ,రోజుల క్రితం గ్రామ వీఆర్వో ద్వారా సమాచారం అందించారు. అందులో ఆయన అడిగిన సమాచారానికి అసంపూర్తి సమాచారము ఇచ్చారని ఆయన అసహనం వ్యక్తం చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2005 లోపౌరులకు సమాచారం అడిగే హక్కు కల్పించిందని, అదే చట్టముగ రూపకల్పన చేశారని అయితే కొంత మంది అధికారులు నిర్లక్ష్యం ,అవగాహన లోపంతో సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. సరైన సమాచారం, ఇవ్వనందుకు ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ కు మొదటి అప్పిల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.





# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు

## పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్

బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య- సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.






# మడాక్ ఫిల్మ్స్ థామా

## రొటీన్‌కు భిన్నంగా సాగిన మూవీ




'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక హారర్ యూనివర్స్‌ను సృష్టించుకుంది ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్. ఇప్పుడీ హారర్ యూనివర్స్‌లోకి రష్మిక - ఆయుష్మాన్ ఖురానాలను తీసుకొచ్చి 'థామా సినిమాను తీర్చిదిద్దింది. అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) ఓ జర్నలిస్ట్. ఒకరోజు మిత్రులతో కలిసి ఓ పర్వత ప్రాంతానికి న్యూస్ కవరేజ్‌కి వెళ్తాడు. అక్కడ అతనిపై ఓ ఎలుగుబంటి దాడి చేయగా.. తడ్కా (రష్మిక) తనని కాపాడుతుంది. ఆమె బేతాళ జాతికి చెందిన యువతి. మనుషుల రక్తాన్ని తాగే అలవాటున్న వాళ్లకు.. ఎన్నో అతీత శక్తులుంటాయి. ఈ జాతికి నాయకుడు థామాగా పిలిచే యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధిఖీ). అతను చేసిన ఓ తప్పు కారణంగా బేతాళ జాతి అతడిని ఎన్నో దశాబ్దాలుగా ఓ గుహలో బందీగా ఉంచుతుంది. అలాంటి బేతాళ సామ్రాజ్యంలోకి అలోక్ వచ్చాడని తెలిసి.. ఆ జాతి వాళ్లు అతడిని శిక్షించే ప్రయత్నం చేయగా.. తడ్కా తప్పిస్తుంది. ఈ క్రమంలోనే అతనిపై ప్రేమతో తన జాతిని విడిచి జనజీవనంలోకి వస్తుంది. మరి ఆ తర్వాత వీళ్ల ప్రేమ ప్రయాణం ఎన్ని మలుపులు సాగింది? అలోక్‌కు తడ్కా ఓ బేతాళిని అని ఎప్పుడు తెలిసింది? ఆమె బేతాళ జాతి పుట్టుక వెనకున్న కారణమేంటి? ఏ తప్పు చేయడం వల్ల యక్షాసన్ దశాబ్దాలుగా గుహలో బందీగా ఉండాల్సి వచ్చింది? తను బయటకి వచ్చాక ఏం జరిగింది? ఈ కథకు 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' చిత్రాలతో ఉన్న లింకేంటి? అన్నది మిగిలిన కథ. మన జానపదాల్లో ఎన్నో బేతాళ కథలున్నాయి. కాకపోతే ఆ జాతి నేపథ్యమేంటి? అదెలా ఆవిర్భవించింది? అన్నది ఎవరికీ పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. ఈ పాయింట్‌ను ఆధారం చేసుకునే ఓ ఫిక్షనల్ హారర్ ఫాంటసీ కథను సిద్ధం చేసుకుంది ఈ చిత్ర బృందం. అయితే ఇది హారర్ జానర్‌లో సాగే చిత్రమైనా దీంట్లో భయం కన్నా ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఆద్యంతం ఓ విభిన్నమైన ప్రేమకథను చూస్తున్న అనుభూతినే పంచుతుంది. దేశంపై దండెత్తడానికి వచ్చిన అలెగ్జాండర్‌ను బేతాళ నాయకుడు యక్షాసన్ అంతమొందించే హారర్ సీక్వెన్స్‌తో సినిమాని ఆరంభించిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. ఆ వెంటనే హీరో పరిచయ సన్నివేశాలతో కథను వర్తమానంలోకి తీసుకొచ్చాడు దర్శకుడు. ఎలుగుబంటి దాడి నుంచి హీరోను కాపాడే ఎపిసోడ్‌తో రష్మిక పాత్రని కథలోకి తీసుకొచ్చిన తీరు.. ఆ తర్వాత వాళ్లిద్దరికీ మధ్య చిగురించే ప్రేమకథ రొటీన్ రొమాంటిక్ లవ్‌ట్రాక్‌లాగే అనిపిస్తాయి. హీరోని బేతాళ జాతి బందీ చేయడం.. వాళ్లు అతన్ని యక్షాసన్‌కు ఆహారంలా గుహలోకి పంపడం.. అక్కడ తనకెదురయ్యే అనుభవాలు ఉత్సుకతరేకెత్తిస్తాయి. నాయకా నాయికలిద్దరూ అక్కడి నుంచి తప్పించుకుని జనజీవనంలోకి వచ్చినప్పటి నుంచి కథలో నవ్వులు మొదలవుతాయి. ముఖ్యంగా తడ్కా బేతాళిని అని.. రక్తం తాగుతుందని తెలిశాక.. ఆ విషయం ఇంట్లో వాళ్లకు తెలియకుండా దాచి పెట్టేందుకు హీరో పడే తిప్పలు ఫన్నీగా ఉంటాయి. ఇక రౌడీలకు బుద్ధి చెప్పే క్రమంలో బేతాళినిగా రష్మిక విజృంభించే తీరు.. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్ధంపై ఆసక్తిరేకెత్తించేలా చేస్తాయి. ఓవైపు హీరో కూడా బేతాళుడిగా మారడం.. మరోవైపు అతన్ని పట్టుకునేందుకు బేతాళ జాతి వ్యక్తులు రంగంలోకి దిగడం.. మరోవైపు రష్మిక చేసిన ఓ తప్పు వల్ల గుహలో బందీగా ఉన్న యక్షాసన్ బయటకు రావడం కథలో సంఘర్షణని రెట్టింపు చేస్తాయి. ఇక ఈ కథలోకి భేడియాగా వరుణ్ పాత్రను తీసుకొచ్చిన తీరు.. ఆ పాత్రకు హీరోకి మధ్య ముడిపెట్టిన వైరం థ్రిల్ పెంచేలా ఉంటాయి. ఈక్రమంలోనే తను దేవీ అనుగ్రహంతో థామాగా మారడం కాస్త సినిమాటిక్‌గా ఉంటాయి. మొత్తంగా కథ గమ్మత్తుగా మొదలై గమ్మత్తుగా ముగియడం విశేషం. రష్మక, ఆయుష్మాన్ ఖురానాలు పోటీపడి నటించారు.

# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.రాజ్-డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనితో పాటు 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో సమంత ప్రస్తుతం నటిస్తున్నారు.





# మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా నటి రేణూదేశాయ్ వెల్లడి

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు. 'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.

